# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్          ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్ని సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 08
సంచిక : 7

**నేపథ్యం: మధుర వాక్కులు తెల్పి - మా తాపము పోగొట్టుము**

పుష్య పౌర్ణమి
13 జనవరి 2025

| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | శ్రీ భరద్వాజ మాస్టారు సుప్రభాతం స్పీచ్ లో సద్గురుని మేలుకొల్పటం - సద్గురు దర్శనం - స్మరణ గూర్చి ఇచ్చిన వివరణ మనం ఈ లింక్ వద్ద విని హృదయగతం చేసుకోగలము. (మొదటి స్పీచ్ సుప్రభాతం వినాలి) |

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

యదంఘ్రి కమల ద్వంద్వం - ద్వంద్వ తాప నివారకం|
తారకం భవ సింధోశ్చ - తం గురుం ప్రణమామ్యహం||

## విషయ సూచిక


| | |
|---|---|
| సంపాదకీయం | 4 |
| భక్తుల అనుభవాలు | 11 |
| సార్ సత్సంగం (భక్తుల డైరీ) | 20 |
| శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు | 22 |
| సార్ సత్సంగం | 27 |
| మహాత్ముల వాక్యాలు | 30 |



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గాస్వామి







సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గాస్వామి

## సంపాదకీయం

**ఓం శ్రీ సాయిరాం**

**తల్లి పుత్రుని చూచిన విధముగా - నను చూడుము దేవా |**
**దీన భాంధవా - లక్ష్మీ రమణా - కరుణించుము దేవా ||**

**మధుర వాక్కులు తెల్పి - మా తాపము పోగొట్టుము |**
**మా కొరకై - మీకు దేవాధి దేవా - పెడితిమి కష్టాలు ||**

**సహించి మా మొర ఆలకించి - దర్శన మీయుమా |**
**దారిద్ర్య రోగ తాపము నుండి మము కాపాడుమా ||**

క్రిందటి E- మాగజైన్ లలో ఆరతి పాటలలోని మొదటి పంక్తుల వివరణగా "అంధకారము దరిచేరి - అజ్ఞానులైన మనను మోహింప చేయటం" , "యోగ మాయను వదిలించుటకై శక్తీ లేదయ్యా - చీకటిని పోగొట్టి మాకు దర్శన మీయుమయా" అని శరణాగతి చేయటం, "సద్గురు దర్శనం వల్ల - దారిద్య రోగ నివారణ" జరిగినప్పుడు కలిగే అనుభవాల పరంపరను గూర్చి న వివరణను చూడవచ్చు.


క్రిందటి సంచికలో "నిర్మలమైన మనసుతో మీ ద్వారము నందు మిమ్ములను పూజించుటకై వేచి ఉన్నాము" అని, "ధ్యానస్థులైన మిమ్ములను


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

చూచుటచే మా మనసు హరింపబడి మీ వచనాలను గ్రోలుటకై తపిస్తోంది" అని వినయము, భక్తి, శ్రద్ధలతో సమర్థ సద్గురునికి విన్నవించుకున్నాము.

బెల్లం చుట్టూ చీమల్లా సామాన్యులను సైతం ఆకర్షించి కట్టి పడేసేది సద్గురు సన్నిధి. ఆ సద్గురుని దర్శనంతోనే, స్మరణతోనే అట్టి ఆనందము - వారి సన్నిధి సంభాషణల పట్ల ఉత్సుకత కలిగినా, మన నిత్య జీవనంలో ఆ సద్గురుడు విశ్వరూపుడు అన్న ఎరుకతో మసలుకోలేని మన అల్పత్వాన్ని సద్గురునికి పై ఆరతి పాటలో విన్నవించుకొంటున్నాము.

మాయకులోబడి ఉన్న మనం మరల మరల తాపమునకు గురి అవుతూ వుంటే సద్గురు రక్షణ ఎలా ఉంటుంది ?

"సద్గురువు మాతృ హృదయంతో విశ్వరూపుడై మన శ్రేయస్సుకై అన్ని రూపాలలో ఆడి - పాడి విలాసము నడిపిస్తున్నాడు, ఇన్ని పరిస్థితులుగా వ్యక్తం అవుతున్నాడు" అన్న సత్యము నుండి మన, ప్రక్క వారి భావాలు, పనులు అనుక్షణం పక్కకు మళ్ళిస్తూ, సద్గురు సన్నిధిని మరపు కలిగిస్తూ ఉంటాయి. "ధర్మాచరణ సద్గురుని చేరుకోవడానికి ఏర్పరచబడింది" అన్న ఎరుకతో ఆచరించడంలో ఏమరుపాటు కలిగి, మన ఇష్టాయిష్టాల త్రాసులో మన, ప్రక్క వారి భావాలు, పనులు, పరిస్థితులు

ఎంచి, రాగద్వేషాలు వహించడం, అట్టి భావ-వ్యక్తిత్వ పరంపరలతో దుఃఖాన్ని కొనితెచ్చుకోవడం, వాటిని అనుభవిస్తూ కూడా కొత్తవి తగిలించుకునే రీతిన ప్రవర్తించడం చేస్తూ ఉంటాము.

ప్రార్ధన సమయంలోనైనా ఇలా మన సంస్కారాల ప్రాబల్యంతో, ఆలోచన - కర్మ చక్రంలో నలగబడి, సద్గురు స్థితిని విస్మరించి ప్రవర్తించి, మన “హృదయస్థుడైన సద్గురునికి బాధ కలిగిస్తున్నాము” అన్న గుర్తింపు కలగజేస్తుంది ఈ హారతి పాట.


“ఒక్కసారి శరణాగతి చేశాక ఎన్నిసార్లు ఆయన్ని ఏమరపాటుతో మరచి ప్రవర్తించినా, తరమబడినా మరలా మరలా మన హృదయస్థుడై ఉన్న సద్గురువు మనను ప్రేమతో సంస్కరింప చూస్తారే కానీ విడవరు” అని మాస్టారు సాయి ప్రబోధామృతంలో చెబుతారు. మాతృ హృదయుడైన సద్గురుని ఎరుక హారతిలో రాగానే, మనం అప్పటివరకు మరుపు, ఏమరుపాటుతో ప్రవర్తించినందుకు క్షమించమని, తల్లి పుత్రుడిని చూసిన విధముగా నన్ను చూడమని, కరుణించి నా హృదయస్థుడై ఉన్న మీరు నన్ను ధర్మ మార్గం వైపు ప్రేరణ కలిగించి నడిపించమని ప్రార్థిస్తున్నాము.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

సద్గురువు మనం కోరకనే మనకు సర్వము (దేహము, మనస్సు, చక్కటి ఆరోగ్యము, జీవన మార్గము, వారి సాంగత్యము, సన్నిధి,..) ప్రసాదించినా వారి పట్ల కృతజ్ఞతతో నడుచుకోలేని మన అశక్తతను కూడా, తల్లి బిడ్డ అసమర్థతను, అజ్ఞానాన్ని ఎన్నిసార్లైనా క్షమించినట్లు, క్షమించి కరణతో వారి ప్రేమను కురిపించి నడిపించమని ప్రార్థిస్తున్నాము.

"త్వమేవ మాతాచ , పితాత్వమేవ" అన్నట్లు సద్గురువు తల్లిగా మాత్రమే కాక తండ్రిగా మనకు మంచి, చెడు బోధించి, బహిరంతరముల యందు ఉండి, సన్మార్గ బోధనతో మధుర వాక్కులను తెలిపి మన తాపమును పోగొట్టమని ఆ తరువాత హారతి పాటలో ప్రార్థిస్తున్నాము.


మన అజ్ఞాన కర్మల పర్యవసానంగా మనకి కలిగిన తాపము దుఃఖములను పోగొట్టే మార్గము కేవలం సద్గురుని సాంగత్యము, మధురవాక్కులు అన్న స్మరణ ఈ హారతి పాట కలిగిస్తుంది. శ్రీ మాష్టారు "సద్గురు వాక్యాలు వేదాల వలె మహా మంత్రాలు" అని చెప్పినట్లు దుఃఖ సాగరంలో మనం కొట్టుమిట్టు ఆడకుండా అమృతంలా రక్షణనిచ్చేవి సద్గురు మధుర వాక్కులు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

శ్రీ మాస్టారి ప్రవచనాలలో చేతుల నిండా మట్టి, గులకరాళ్లు నింపుకున్న పిల్లవానికి తల్లి మంచి తినుబండారాలు ఇవ్వడానికి ముందు చేతి నుండి వాటిని తొలగించి శుభ్రం చేసి ఖాళీ చేతులు చేసి తరువాత తినుబండారాలను పెట్టినట్లు, మన అవగాహన లోపం కారణంగా సృష్టి - వ్యక్తుల పట్ల అజ్ఞానభావాల భ్రమలో మనసును నింపుకొని దుఃఖాన్ని తాపాన్ని కొని తెచ్చుకుంటున్న మనకు, సద్గురువు తల్లి-తండ్రి లాగా వాటి నుండి మన మనసును ఒక క్షణమైనా విడగొట్టి, వారి సన్నిధిలో వారి దర్శనము, మధురవాక్కులతో ప్రేమ-కరుణ కురిపిస్తూ ఆ తాపాన్ని పోగొడతారు. అలా పోగొట్టమన్న ప్రార్థన ఇది.


మరలా, మరలా వారి సాంగత్యంతో, ఎంతో ప్రేమ-ఓరిమితో, మన పట్ల నిరంతర శ్రద్ధతో, సద్గురువు మనకు వారి సన్నిధి-మధురవాక్కులు ప్రసాదిస్తూ ఉన్నా, మన ఇష్టాయిష్టాలు, వ్యామోహాలు, బలహీనతల ప్రాబల్యము, ప్రాధాన్యతతో అట్టి సద్గురువును విసిగిస్తూ ఉంటాము. "రాగద్వేషాదులు వదలక, దాని పర్యవసానంగా వచ్చే దుఃఖము, తాపము పోయే మార్గానికి సద్గురుని మరల ప్రార్థిస్తూ ఉండే డోలాయమాన పరిస్థితుల్లో మనం సద్గురునికి కలిగించే నిర్లక్ష్యము, విసుగు, శ్రమ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

మొదలగు కష్టాలను పెడుతూ ఉన్నాము”. అట్టి ఎరుకతో క్షమాభిక్ష యాచించే శ్లోకం “మా కొరకై మీకు దేవాధి దేవా పెడితిమి కష్టాలు” .


అందరి మహాత్ముల జీవిత చరిత్రలలో సద్గురువు మనకు ఎంతో కృపతో మేలు చేస్తున్నా మన అజ్ఞాన కర్మలు, అవగాహనా లోపం కారణంగా వారిని వేధించిన, కష్ట పెట్టిన సన్నివేశాలు ఎన్నో చూడవచ్చు. శ్రీ సాయినాధుని సన్నిధిలో అవస్తే సంఘటన, మొహిద్దున్ తంబులి అనుభవము, బాబా మసీదులో నిత్యం దీపాలు వెలిగించుటకు నూనెను ఇవ్వ నిరాకరించిన వర్తకులకు నీటితో దీపాలను వెలిగించిన లీల కొన్ని ఉదాహరణలు. అట్లే శ్రీ వెంకయ్య స్వామి వారి చరిత్రలో వేలూరు సుబ్రహ్మణ్యం గారి అనుభవాలు, చలమానాయుడికి సేద్యం పనులు సైతం చేయటం, తలుపూరు ఈశ్వరమ్మ గారి జిల పోగొట్టటం, స్వామి అనుకున్న పని అయితే కదా అయ్యా గంజి ముట్టేది అని అయిదు రోజులు సైతం ఆహారము నిద్ర త్యజించి వారి తపస్సుతో కరువు, కాటకాల నుండి రక్షించడం మొదలగునవాని నుండి వారి నిరంతర తపో ఫలంతో తనను ఆశ్రయించిన వారి లోకిక, ఆధ్యాత్మిక శ్రేయస్సు చేకుర్చటం వరకు ఎన్నో ఉదాహరణలు చూడవచ్చు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

శ్రీ భరద్వాజ మాష్టారి వద్ద దామోదర్ సంఘటనలో కానీ, శ్రీ సుబ్బరామయ్య సార్, శ్రీ మాష్టారి వద్ద చదువుకున్న ఎందరో విద్యార్థులు వారి లౌకిక జీవనములో స్థిరపడుటకు, మానసిక సమతుల్యత సముపార్జించే సమయంలో వారి ఒడుదుడుకుల్లో పాలుపంచుకుంటూ వారిని ఎంతో సమయము వెచ్చించి, ఓరిమితో సంస్కరించటం, ఆధ్యాత్మిక అనుభూతులు ప్రసాదించడం, సద్గురు శరణాగతిలో స్థిరపరచడం చూడవచ్చు. శ్రీ సుబ్బరామయ్య సార్, శ్రీ మాష్టారు వారిని దర్శించ వచ్చేవారికి ఎంతో సమయం వెచ్చించటం, ఏ సమయంలో అయినా సరే వారు సౌలభ్యములో ఉండటం, వందల లెటర్ల ద్వారా వారిని సందేహాలు, సందేశాలకై ఆశ్రయించిన వారికి సహాయం అందించటం వారి మాతృ ప్రేమకు నిదర్శనం.


తల్లిలా మన అజ్ఞానము, కృతఘ్నత సైతం క్షమించి ప్రేమగా నడిపించమని, తండ్రిలా మన అశ్రద్ధ, చాపల్యాల వల్ల కొని తెచ్చుకున్న తాపము నుండి మధురవాక్కులు తెలిపి రక్షించమని, గురువులా మన హృదయస్థునిగా ఉన్న సద్గురుని గుర్తుతో ప్రార్థన శరణాగతి చేస్తూ, అంతలోనే నేను-నాది అనే భావాలను భ్రమలో వారిని వెళ్లగొట్టి మరచి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ప్రవర్తించే మన కష్టపెట్టే డోలాయమానమైన సంస్కారం నుండి మనను బయటపడవేసి నిరంతర ఎరుక, స్మరణ ప్రసాదించమని ఈ హారతి పాటలో విన్నవించుకుంటున్నాము.

## భక్తుల అనుభవాలు

### ఓం నారాయణ - ఆది నారాయణ


**శ్రీ శివరత్నం ఇలా చెప్తున్నారు:** 2023 లో మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామి వెళ్ళినప్పుడు సంతానం కలిగితే అక్కడ అన్నదానం చేస్తాను అని మ్రొక్కుకున్నాను. సంవత్సరం తిరిగేసరికి నాకు సంతానం కలిగింది. మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామి సమాధి మందిరం నిర్వాహకులను ఒక శనివారం రోజు రాత్రిపూట అన్నదానం చేయాలి అంటే ఎంత అవుతుంది అని అడిగాను. ఆయన సుమారు 1,500 భక్తులు వస్తారు అందువలన 75,000 రూపాయలు అవుతుందండి అని చెప్పారు. అంత డబ్బులు ప్రస్తుతానికి లేవు అందువలన పిల్ల పెద్ద అయిన తర్వాత మ్రొక్కు తీర్చుకుందాం అని నేను ఆలస్యం (డిలే) చేస్తున్నాను. డిసెంబర్ 2024 లో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

దత్త జయంతికి 4 రోజులు ముందర ఒకరోజు రాత్రి సుబ్బరామయ్య సార్ గారు స్వప్నంలో కనిపించి నాతో “మీ అమ్మ దగ్గరకు వెళ్లి ఆమెను చూసి మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామి దగ్గరకి వెళ్లి మ్రొక్కు తీర్చుకొని రా” అని స్వప్నాదేశం ఇచ్చారు. నేను కలలోనే ఇక్కడ చాలా పనులు ఉన్నాయి మా అమ్మ దగ్గరికి వెళ్ళటం కష్టం సార్ అని చెప్పాను. అప్పుడు సార్ “సరే మీ అమ్మ సంగతి నేను చూసుకుంటాను నువ్వు మొగిలిచర్ల వెళ్లి మ్రొక్కు తీర్చు” అన్నారు.


తర్వాత రోజు పొద్దున మా అమ్మ ఫోన్ చేసి రాత్రి నాకు ఊపిరి ఆడక చచ్చిపోతాను అనిపించింది. భగవంతుని దయవల్ల కోలుకున్నాను. నేను చనిపోయినట్లయితే మీకు చెప్పడానికి కూడా ఎవరూ ఉండే వాళ్ళు కాదు అని చెప్పేసరికి సుబ్బరామయ్య సార్ మా అమ్మ సంగతి చూసుకుంటాను అన్నది అర్థమైంది. అంతే కాకుండా మా అమ్మకు జరిగిన విషయమే నాకు జరిగితే మ్రొక్కు తీర్చకుండా పోతుంది అందువల్ల వెంబడే మ్రొక్కు తీర్చుకుందామని మందిర నిర్వాహకులకు ఫోన్ చేసి ఏ శనివారం రోజు నేను అన్నదానం చేయటానికి అవకాశం ఉందో అని అడిగితే డిసెంబర్ 21 వీలవుతుంది అని చెప్పారు. అన్నదానం చేయటానికి మాకై


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్గాస్వామి

మేమే స్వంతంగా సరుకులు తీసుకు వచ్చి వంటలు చేసి అన్నదానం చేసుకోవచ్చా అని అడిగితే ఆయన అలా చేసుకోవచ్చని, అక్కడ ఒకాయన ఫోన్ నెంబర్ ఇచ్చి ఆయనతో కలసి మాట్లాడి చేసుకోమని చెప్పారు. నేను వారితో మాట్లాడి వాళ్ళు చెప్పిన సరుకులు తీసుకుని డిసెంబర్ 21 మధ్యాహ్నమునకు మేము అక్కడకు చేరుకున్నాము. ఆ రోజు మందిర నిర్వాహకుల సహకారంతో శనివారం రోజు రాత్రి 1300 భక్తులకు భోజనాలు ఏర్పాటు చేసి అన్నదానం చేసాము.


కొసమెరుపు ఏమిటంటే నేను తీసుకు వచ్చిన సరుకుల్లో ఒక బస్తా (25 కేజీల) బియ్యం మిగిలింది. తర్వాత రోజు ఆదివారం ఉదయం మా అత్తమ్మ, నా పూర్వ విద్యార్థిని ఇచ్చిన దక్షిణతో 600 మందికి పైగా భక్తులకు ఫలహారం ఇచ్చే సేవ కూడా చేసుకోగలిగాము. అంతేగాకుండా ఇవన్నీ చేయటానికి ఖర్చు 40 వేల రూపాయలు లోపల అయ్యింది. సుబ్బరామయ్య సార్ మన యొక్క అవసరాలను గమనిస్తూ మనల్ని గైడ్ చేస్తూ నా యొక్క బాగోగులు మాత్రమే గాకుండా నా తల్లిని కూడా రక్షిస్తున్నారు. అంతేగాకుండా 40 వేల రూపాయలతో అన్నదానం జరగటం కేవలం సార్ కృప మాత్రమే అని అర్థమవుతుంది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

**శ్రీ రామకృష్ణ బట్టు ఇలా చెపుతున్నారు:**

అడగందే అమ్మ అయినా పెట్టదు అనేది వాడుకలో ఉన్న సామెత. కానీ అడగకపోయినా అవసరమైనవన్నీ చేసేదీ, మనల్ని రక్షించేదీ భగవంతుడైన సద్గురువే అనే విషయం మనం మర్చిపోతుంటాము. లౌకికమైన తల్లిదండ్రులకే తమ బిడ్డలు బాగుండాలని ఆశ ఉన్నప్పుడు, ఈ విశ్వం అంతటికీ తల్లి, తండ్రి, గురువు అయిన భగవంతుడు అంతకు ఎన్నో రెట్లు ఎక్కువగా మన బాగు కోరతాడు, అందుకు శ్రమిస్తాడు. కానీ మనం ఆయన కృపను, కృషిని గుర్తించలేక ఆయన మన కోరికలన్నీ నెరవేర్చలేదని అలుగుతుంటాం.

మనం సరిగా అబ్జర్వ్ చేసుకుంటే సద్గురువు మనల్ని అనుక్షణం కంటికి రెప్పవలె కాపాడుతున్నారు అని తెలుసుకోగలం. కానీ మనకి సహజంగా అంతటి అబ్జర్వేషన్ ఉండదు కనుక ఏదో ఒకటి రెండు సందర్భాలలో మాత్రం 'ఆహా దైవం ఎంత సహాయం చేసాడు' అని అనుకుంటాం... అది కూడా ఆయన దయ వలన మాత్రమే.


1) సుమారుగా 2007 సం|| లో అనుకుంటా... ప్రతి నెలా గొలగమూడి లో రెండు రాత్రులు నిద్ర చేయాలని నాకు మొక్కు ఉండేది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

అలా ఒకసారి నేను గొలగమూడిలో ఉండగా మా నానమ్మకి ఒంట్లో బాగోలేదని అర్జెంటుగా గుంటూరు వచ్చేయమని మా నాన్నగారు ఫోన్ చేశారు. కానీ అప్పటికి నా రెండు నిద్రలు చేయాలన్న నియమం పూర్తవనందున ఏం చేయాలో తెలియని గందరగోళ పరిస్థితులలో శ్రీసుబ్బరామయ్య సార్ గారిని అడగటానికి వెళ్ళాను. అప్పుడు రాత్రి 8 గంటలవుతుంది... అది సార్ ఆహారం తీసుకునే సమయం. మామూలుగా ఆ టైంలో అమ్మగారు ఎవరినీ అనుమతించరు కానీ నా తాపత్రయము, ఆందోళన చూసి అమ్మగారు నన్ను లోపలకి రానిచ్చి 'ఈ అబ్బాయి ఏదో అడుగుతాడంట' అని చెప్పి సార్ దగ్గరికి తీసుకెళ్లారు. శ్రీ సార్ వివరం కనుక్కుని 'మీ నాయనమ్మకు ఏమీ కాదు. నువ్వు శుభ్రంగా రెండు నిద్రలు ఇక్కడ చేసి వెళ్ళు' అని చెప్పారు. శ్రీ సార్ చెప్పినట్లే మా నానమ్మ కోలుకుని, తర్వాత 10 ఏళ్ళు పైగా ఎంతో ఆరోగ్యంగా జీవించారు.


2) మనం కొన్నిసార్లు అజ్ఞానం వలన లేనిపోని కొత్త కొత్త కష్టాలు కొని తెచ్చుకుంటూ ఉంటాము. నాకు కలిగిన అలాంటి అనుభవం ఒకటి ఏమిటంటే: మా అపార్ట్మెంట్ అసోసియేషన్లో 'టెర్రస్ మీద మొక్కలు పెంచరాదు' అని చెప్పి ఒక రూల్ తీసుకొచ్చారు. 300 పైగా కుటుంబాలలో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తస్వామి

చాలా మంది వాళ్ళ పూలకుండీలు, మొక్కలు తీసేసారు కూడా. కానీ నేను మాత్రం మరి ఇద్దరు, ముగ్గురుతో కలిసి దాన్ని గట్టిగా రెసిస్ట్ చేశాను. అప్పుడు అసోసియేషన్ ప్రెసిడెంట్ మమ్మల్ని విడిగా మీటింగ్ కి రమ్మని పిలిచాడు. నేను నాకు అందరి సపోర్టు ఉందనే భ్రమలో ఆ మీటింగుకి అందరిని పిలవాలి అని ఆ మెసేజ్ అందరికీ ఫార్వర్డ్ చేద్దాం అని ఆవేశపడ్డాను. కానీ శ్రీసార్ ఆలా చేయవద్దని చెప్తున్నారు అని స్పష్టంగా తెలుస్తోంది. సరే! శ్రీసార్ చెప్తున్నారు కనుక అందరినీ పిలిచే ఆలోచనకి స్వస్తి పలికాను. తర్వాత నేను, మరి ఆ ఇద్దరు ముగ్గురం మాత్రం మీటింగుకి వెళితే ఆ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎంతో సున్నితంగా మాకు వివరించి మొక్కులు తీసివేయించారు. తర్వాత తెలిసింది ఏమిటంటే ఆ ప్రెసిడెంట్ తప్ప అందరూ మా ముగ్గురి మీదా కోపంతో ఉన్నారనీ, మీటింగ్ ఎప్పుడో తెలిస్తే వచ్చి పోట్లాటకి సిద్ధముగా ఉన్నారనీ. నిజానికి నేను గనక శ్రీ సార్ మాట వినకుండా ఆవేశపడి ఉంటే అందరితో గొడవ పడవలసి వచ్చేది.

3) అలాగే ఆఫీసులో కూడా ఒకసారి మా క్లైంట్ ది తప్పనుకొని వాళ్లకు నేను ఆవేశంగా ఏదో మెయిల్ పంపిద్దాం అనుకుంటే శ్రీసార్ స్పష్టంగా వద్దని సందేశం ఇచ్చారు. తీరా చూస్తే తప్పు మా వైపే ఉంది. శ్రీ



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

సార్ మాట వినకుండా ఆవేశపడి ఉంటే అప్పుడు కూడా ఎంతో గందరగోళానికి గురై ఉండేవాడిని. అలా కాకుండా శ్రీ సారే నన్ను కాపాడారు.

4) గత నెల 2024 డిసెంబరు లో మా software లో కొన్ని తప్పులు ఉన్నాయి అని మేము ఎంత ప్రయత్నించినా కొన్ని సరి అవ్వలేదు.

వెంటనే సరి చేయకపోతే క్లయింట్ వద్ద నుండి కంప్లైంట్స్ వస్తాయి అని మా మేనేజర్ కూడా కోపంగా ఉన్నాడు. మరురోజుకి కూడా అవ్వకుంటే వేరే వాళ్ళని పిలుస్తాను అన్నట్టుగా అన్నాడు. నిజానికి మేము అవి సరి చేయలేక పోయాము. కానీ శ్రీ సార్ లీలా విలాసం అన్నట్లుగా మా క్లయింట్ వద్దనుండి ఆ ప్రాబ్లెమ్ సాల్వ్ అయినట్లు రిపోర్ట్ వచ్చింది. అందుకు మా మేనేజర్ కొంచెం శాంతించాడు. దాంతో మాకు మరి కొంత టైం దొరికింది గనుక ఈ లోపల మెల్లిగా ప్రాబ్లం సాల్వ్ చేసేసాము.

5) 2022 లో శ్రీసార్, అమ్మగారి దయ వలన మేము మంచి అపార్ట్మెంట్స్ లో కి మారాము. ఇక్కడ నాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అంతా హాయిగా సుఖంగా ఉండేసరికి ఆ దైవం పట్ల కృతజ్ఞతగా, ధర్మంగా ఉండాల్సింది పోయి కొన్ని తప్పుడు ఆలోచనలు చేశాను. వెంటనే ఆ



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

కరుణామయుడు శ్రీ కంచి పరమాచార్య స్వామి వారి పటంలో నుండి అది తప్పు అని తెలియజెప్పి మళ్ళీ నన్ను సన్మార్గంలోకి మళ్ళించారు.

6) ఒకప్పుడు నేను శ్రీ సార్ దగ్గరకు వెళ్లి 'సార్! నేను నెలకి ఒకసారి మాత్రమే గొలగమూడి వస్తున్నాను. అది కూడా ఏదో మొక్కుబడిగా వస్తున్నాను. మిగతా వారి (సాయి, ప్రసాద్, నగేష్, మొ|| వారు) లాగా ప్రేమతో భక్తితో రావటం లేదు' అంటే ప్రేమమూర్తి అయిన శ్రీ సార్ **'నీకు భక్తి ఉందో లేదో అనవసరం. ప్రతి నెలా గొలగమూడి వస్తూ ఉండు. మిగతా సంగతి శ్రీ స్వామి చూసుకుంటారు'** అని మధుర వాక్కులతో ధైర్యం చెప్పారు.


7) ఒకసారి నేను శ్రీ సార్ ప్రక్క గదిలో ఏదో వంట చేద్దామని తెలిసీ తెలీక తాళింపులో చాలా ఎండు మిరపకాయలు వేసాను. దాంతో ఎంతో కోరు పుట్టి శ్రీ సార్ గారికి కూడా ఎన్నో తుమ్ములు వచ్చాయి. అప్పుడు సార్ నన్ను తిడతారేమో అనుకున్నాను. కానీ శ్రీసార్ నన్ను ఒక్కమాట కూడా అనలేదు. కనీసం ఎవరు అలా చేసింది అని కూడా అడగకుండా ప్రేమగా నవ్వుతూ పలకరించారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**శ్రీ శేషు కృష్ణ, చెన్నై ఇలా చెబుతున్నారు :**


శ్రీ సుబ్బరామయ్య సార్ ఎంతో ప్రేమ కరుణ స్వరూపులు. తనను ఆశ్రయించిన లేదా దరిచేరిన వారికి ఆయన యొక్క ప్రేమతత్వం అమోఘంగా అనుభవం అయ్యేది. ఆయన నేటికీ నిత్యసత్యులై భక్తులకు కష్టాలు, ఇబ్బందులు తీరుస్తూ తన ప్రేమ స్వరూపాన్ని నిరూపిస్తూ ఉంటారు. అందుకు ఈ క్రింది సన్నివేశం ఉదాహరణ: డిసెంబర్ 31, 2024 నేను నా కర్తవ్య నిర్వహణలో ఉన్నప్పుడు రాత్రి 11:30 అయింది. ఇక పడుకుందాము అని అనుకుంటూ ఈ రోజు డిసెంబర్ 31 కదా అని అనుకుంటూ నిద్రకు ఉపక్రమించాను. గత కొన్ని సంవత్సరాలుగా సంవత్సరము చివరి రోజు కదా అని 12 గంటల వరకు మేలుకొనడం లేదు. గాడ నిద్రలో శ్రీ సార్ తెల్ల డ్రెస్ లో సైకిల్ మీద వెళుతున్నారు. నేను కూడా సైకిల్ మీద వెళుతూ ఉంటే సార్ నా వైపు ప్రేమతో చూస్తూ అంతకు ముందు నుంచి నేను ఏ సాంకేతిక విషయం నేర్చుకుంటే నాకు మేలుగా ఉంటుందో అని మదన పడుతున్న దాని గురించి సార్ విశదీకరిస్తున్నారు. నేను అంతకు ముందు నుంచి రెండు సాంకేతిక సమస్యలలో దేని గురించి నేర్చుకుని దానిని తీసుకుంటే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

బాగుంటుంది? అనేది ఆలోచిస్తున్నాను. శ్రీ సార్ సైకిల్ మీద నాతో పాటు తొక్కుకుంటూ వస్తూ ఆ రెంటిలో ఒక దాని గురించి విశదీకరిస్తున్నారు. ఏమీ అడగలేదు, కానీ నేను మదన పడుతున్న అని గుర్తించి, శ్రీ సార్ దానిని పరిష్కరించడం, నాకు అవసరమైన మార్గదర్శకత్వం చేయడం శ్రీ సార్ యొక్క విశేష ప్రేమకు మచ్చుతునక. శ్రీ సార్ నిత్యసత్యలు, తనను ఆశ్రయించిన వారిని అనుక్షణం కనిపెట్టుకొని ఉండి మనకు అవసరమైన సందేశము ఇచ్చి, మార్పును తెప్పించి నడిపించే మార్గదర్శకులు. ఈ గుర్తుతో, పూర్ణ విశ్వాసంతో నిరంతరం వారి స్మరణతో ఉండటమే మనం చేయవలసిన కృషి!

## సార్ సత్సంగం (భక్తుల డైరీ)

20-ఆగస్టు-2005

1) ఆఫీస్ కి వెళ్లే ముందర ఒక 5 ని||లు తీవ్ర నామస్మరణ చేయమని చెప్పారు.
2) ఏదన్నా నిర్ణయం తీసుకోవాలంటే ఇష్టాయిష్టాలు లేకుండా మాస్టర్ గారు చేసి చూపిన 4 పద్ధతులు చెప్పారు.

a) దీక్ష, పారాయణ

b) చీట్లు పెట్టడం

c) ఎవరన్నా మనిషి ద్వారా చెప్పించడం

d) పుస్తకంలో random గా పేజీ తీయటం

3) అంతా మన మంచికే! అన్నీ స్వామి మంచికే చేస్తాడు అని గుర్తుంటే ఇక స్వామిని ఏమీ అడగనక్కర్లేదు.

4) నామస్మరణ బాగా చేయాలి

5) మనస్సులో ఆలోచన లేకుండా ఉంటే ఎలా ఉంటుంది? అని ప్రశ్న వేసిన దానికి మనస్సు అనేది లేదు. ఆలోచనలను మన మనస్సుగా రూపకల్పన చేస్తాము.

6) ఆశ అనే దాన్ని పోగొట్టుకోవాలి.

జులై 2005


- దర్గాస్వామి స్వప్నంలో కనబడి నోరును క్రింద అంగాన్ని మూసేస్తే జాగ్రత్తగా ఉంచితే నేను అన్ని చూసుకుంటాను అని చెప్పారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

- ఈ స్వప్న సందేశం ఈ స్వప్నం గురించి సుబ్బరామయ్య సార్ కి చెబితే నోటిని కంట్రోల్ చేస్తే అన్ని కంట్రోల్లో ఉంటాయి అని చెప్పారు.
- ఎంత తినాలో అంత తింటేనే ధర్మం అని అన్నారు జిహ్వాచాపల్యం కోసం తినకూడదు అని emphasize చేశారు.

## శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు

**25-03-2000 న శ్రీమతి లక్ష్మక్క గారికి : మమ మాయా దురత్యయా (శ్రీ సార్ పరిప్రశ్న)**

గొలగమూడి,

25-03-2000

పూజ్య గురుబంధువులైన శ్రీమతి లక్ష్మక్క గారికి పెసల సుబ్బరామయ్య నమస్కారములు.


మీ లెటరు చూచి చాలా ఆనందమైనది. మీ లెటరుకు రిప్లై వ్రాయడం కూడా సత్సంగమే కదా! అందుకే ఆనందం. పిల్లలు కులాసానా! సార్ గారు ఎలా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ఉన్నారు? మీ ఆరోగ్యం బాగుంది కదా? రాజు, నాగమణి, మిగిలిన వాళ్లందరినీ అడిగినట్లు చెప్పండి.

నాకు చాలా రోజులుగా "సదా సత్ స్వరూపం" స్తోత్రం చదివినప్పుడల్లా మనం వట్టి అబద్ధాలు స్తోత్రం చేస్తున్నాము అని ప్రతినిత్యం అనిపిస్తుంది.

ఎందుకంటే -

**"సాయి రూప ధర రాఘవోత్తమం – భక్త కామ విభుద ధృవం ప్రభూ;**
**మాయయోపహత చిత్త శుద్ధయే – చింతయామి అహర్నిశంముదా".**


అన్నారు ఉపాసనీబాబా గారు. **అహర్నిశలూ నిన్ను చింతన చేస్తాను, మాయచేత హతమైన నా చిత్తమును శుద్ధిచేయుము అని ప్రార్థిస్తున్నాము. మనము అహర్నిశలూ చేసేది నిజమేనా? వట్టి వట్టి ప్రార్థనలా? మాయచేత ఆక్రమించబడి హతమైన మనస్సు నిరంతరము పరమాత్మను చింతిస్తుందా. మనలను ఆక్రమించిన మాయ, మనలను అలా చింతింపనిస్తుందా అనేది నా సమస్య.** మీకు తప్ప చాలా మందికి వ్రాశాను. ఎవ్వరూ చెప్పకపోతే ఇక లాభం లేదని **శ్రీ మాష్టరు గారికే నమస్కరించి నా సందేహం తీర్చమని అడిగాను.** మన మీద వారికెంత అనురాగమో చూడండి. అడిగిన వెంటనే జ్ఞానేశ్వరి భగవద్గీత చదవమన్నారు. భగవద్గీతలో కూడా ఇదే సమస్య ఉంది? "మమ మాయా దురత్యయా, మామేవ యే ప్రపద్యంతే మాయా మేతాం తరంతితే"


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

నామాయ దాటశక్యము కానిది. కానీ నన్నొక్కడినే శరణు పొందినట్లయిన మాయను దాటగలవు. మాయకు లోనైన మనము భగవంతునికి అనన్య శరణాగతి చేయగలమా? ఆ మాయ మనలను అలా చేయనిస్తుందా?

జ్ఞానేశ్వరి భగవద్గీతలో ఈ ఒక్క శ్లోకానికి నాలుగు పేజీల వివరణ వ్రాశారు. అందులో 3 1/2 పేజీలు మాయ యొక్క స్వరూపము, దాని ప్రతాపము వర్ణించారు. మిగిలిన అర పేజీలో కొత్త పేరాగ్రాఫు మొదలు పెడుతూ - **సద్గురువును ఆశ్రయించిన వారికి ఈ మాయ యొక్క బాధ లేదు అన్నారు శ్రీ జ్ఞానేశ్వరులు.**

**బాగానే ఉంది గాని సద్గురు యొక్క సమాగమము ఆశ్రయము పొందడం ఎలా? ఇది మరొక సమస్య.**

నేను వెంటనే శ్రీ మాష్టారిని ప్రార్థించకుండా రెండు మూడు రోజులు నా సొంత తెలివి మరియు ఇక్కడుండే మిత్రులను అడిగినా సరైన సమాధానం రాలేదు.

గీతలో 7 అధ్యాయము 28 శ్లోకం అనుకుంటాను...


**ఏతాం త్వంత గతం పాపం - జనానాం పుణ్య కర్మణాం**
**తే ద్వంద్వ మోహ నిర్ముక్తాః - భజంతే మాం దృఢ వ్రతాః**
**ఈనాటి పుణ్యఫలము గతంలోని పాపఫలం కంటే ఎక్కువగా ఉంటే నన్ను దృఢవ్రతులై భజించగలరు.** జ్ఞానేశ్వరి భగవద్గీతలో ఈ శ్లోకము నాకు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

బోధపడునట్లు వివరించలేదు. **పుణ్యకర్మలు ఏమిటో చెప్పలేదు. మరలా గొడవే అయింది. ఇక వీలులేక శ్రీ మాష్టరు గారినే ప్రార్థించాను.** వెంటనే నా మనసులో అవధూతలీలలో ఒక చోట పుణ్యము అనే మాట శ్రీ మాష్టారు గారు వాడిన సన్నివేశం గుర్తుకు వచ్చింది. అది ఏమిటంటే - ఒక సేవకుడు శ్రీ స్వామి వారి కోరిక మేరకు, వారిని తన వీపు మీద ఎక్కించుకొని సిద్ధలయ్య కొండపైకి మోసుకుపోతాడు. అప్పుడు శ్రీ స్వామి వారు అంటారు "అయ్యా! మూరకు మూడు కోట్లు కట్టి రసీదు తీసుకుపోయ్యారయ్యా" అని. దీనికి మాష్టరు గారు వ్యాఖ్య వ్రాశారు - ఏమని?

ఆ సేవకుడు శ్రీ స్వామి వారిని మోసిన ప్రతి మూరెడు దూరానికి అనంతమైన పుణ్యం అతని పేర జమ వ్రాయబడింది అని అర్థం అని వ్రాశారు.

**అంటే శ్రీ స్వామి వారికి సేవ చేస్తే అనంతమైన పుణ్యమన్నమాట.** మరి ఇప్పుడు శ్రీ స్వామి వారు లేరు గదా? ఎవరిని సేవించి పుణ్యమార్జించాలి? అనేది నా సంశయము.

అందుకు శ్రీ మాష్టరు గారే నాకు తోచేటట్లు చేశారు. ఏమిటి? **- "అన్ని జీవులలో వెంకయ్య ఉన్నాడని వ్రాసుకో" మన్నారు.** ఇదే విధంగా శ్రీ సాయి చరిత్రలో కుక్కకి రొట్టె పెడితే నాకే పెట్టావు అన్నారు. పిల్లిని కొడితే నన్నే



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

కొట్టావు అన్నారు. గనుక **ఏ ప్రాణిని ఆదరించినా, నిరాదరణ చేసినా అది వారికే చెందుతుందని చెపుతున్నారు. గనుక ఏ ప్రాణికి హితము చేసినా లేక ఉపకారము చేసినా అది వారికే చెందుతుంది గనుక అది పుణ్యకర్మ అని నాకు తోచింది.** కానీ గ్రంథ మూలకంగా ఇవి పుణ్యకర్మలు అనే మాట నాకు దొరకలేదు.

**పై వివరణంతా బాగుంది కానీ నా మనస్సు, గ్రంథము లో ఇవి పుణ్యకర్మలు అని ఎక్కడా చెప్పలేదు కదా**. గీతలో చెప్పియున్నా నాకు ఫలానా చోట అని తెలియలేదు గదా అని మదన పడుతూనే ఉన్నాను.

**22-03-2000 ఉదయం రేడియో తిప్పాను. సరిగ్గా సూక్తి ముక్తావళిలో వేమన పద్యం** చదువుతూ దాని భావం చెపుతున్నారు. నాకు పద్యం వ్రాసేటంతగా గుర్తులేదు. భావం మాత్రం ఇది. **"ఏ జీవికి ఉపకారం చేసినా అది పుణ్యము. ఏ జీవికి అపకారం చేసినా అది పాపమే" అని శ్రీ వేమన గారు చెప్పారు. శ్రీ మాష్టరు గారు మన భావాలను, సందేహాలనూ ఎంత గొప్పగా వింటున్నారో, ఎంత చక్కగా వెంటనే మన సందేహాలు తీరుస్తున్నారో చూడండి. ఈ సందేశాల సారాంశం ఒకటే గదా! మన సాధనంతా ఇతర జీవులకు ఉపకారం చేయడమే ధ్యేయంగా సాగితే సర్వం సమకూరుతుందని తేలింది.**



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

మా మామగారు ఉన్నారు - ఆయన ఎవరినో దోవన పొయ్యేవాళ్ళను తీసుకు వచ్చి అన్నం పెట్టాలంటాడు. శ్రీ స్వామి వారు ఆకలై కొంగు పట్టిన వాడికి అన్నం పెట్టమన్నారు -అంటే మనలను అడగాలి. అంతేగానీ మనం అన్నం పెట్టాలని అతిథిని వెతుక్కోకూడదని అర్ధం. అలాగే ఇతర సహాయాలు కూడా. **అందరిలో అంతర్యామిగా ఉన్న పరమాత్మను నిరంతరం గుర్తిస్తూ ధర్మం, సత్యం తప్పకుండా నడిపించమని హృదయపూర్వకంగా శ్రీ మాష్టారిని ప్రార్థిద్దాం.**

నమస్తే, పెసల సుబ్బరామయ్య

**-------- సద్గురు దేవా శరణం శరణం --------**

## సార్ సత్సంగం

[To Dos for getting Trupti and Shanti (తృప్తి శాంతి రావటానికి చేయవలసినవి)]

అట్టనే సిద్ధారూఢ స్వామి చరిత్ర వస్తే ఆ రెండే!


1. నేను నా కొడుకునే!


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

2. నా కర్మము నీ దృష్టి ద్వారము గుండా నీ మనస్సులో చేరినది. అక్కడ అంతర్యామియైన గురువు నిన్ను ప్రేరేపించి, నీ చేత ఈ పని చేయించారు. నా కర్మమును నాకు తినిపించి, తీర్చివేసిన ఆ గురువుకు నా నమస్కారములు!

తక్కినవన్నీ నాకు immaterial.

నాకు కోపం పోవటమెట్లా, శత్రుత్వం పోవటం ఎట్లా? శత్రుత్వం పోయే దానికి మార్గం ఏమిటి?


ఆయన చెప్పినది నాకు బాగా అప్పీల్ అయ్యి నా హృదయానికి పట్టుకున్నది. భరద్వాజ మాస్టర్ చెప్పినప్పుడు వాడ్ని మీరు ఎప్పుడు అన్నారు? వాడు కత్తి ఎత్తుకుని వస్తుంటే వాడ్ని మీరెప్పుడు అన్నారు లే సార్ అని నేనంటే "అనలేదు. నువ్వు చెప్పినట్టు అనుకుందాము. ఇప్పుడు నేను అన్నాను కనుక నేను గమ్మున రియాక్ట్ కాకుండా ఉంటే మనకేం నష్టం? ఆ నష్టం ఉంటే వాడు అనుభవిస్తాడు అంతే కదా!" అది నాకు అర్థం కాలా! ఈ ఋణానుబంధం ఉంటేనే కంటి ద్వారం గుండా లోపలికి పోతుంది విశ్వ గురుడి చేత కొడతాడు, తిడతాడు ఇంకేవో మనస్పర్ధలు వస్తాయి అనేది అర్థం కాలా అప్పుడు! ఈయన చెప్పినప్పుడు అర్థం అయిపోయింది బాగా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

వేణు సార్ అంటే ఏమి జరిగినా అలజడి లేకుండా చూస్తూ ఉండాలా?


సార్: అలజడి లేకుండా ఉండాలి. చూస్తూ ఉండటమే! అవన్నీ కరిగిపోతుంటాయిలే! వెంకయ్య స్వామి చెంప మీద కొడితే గమ్మునుండల అట్లా! మనం నేర్చుకోవాల్సింది అదే! మీకందరికీ అట్లాంటివి వచ్చి ఉండవు నాకు మాత్రం వెంకయ్య స్వామి అన్నీ రప్పించినాడు. మక్కెలు విరగ దంతాము, తెల్లవారేసరికి వీడ్ని చంపేయాలి పూరి ఇంట్లో పెట్టి, ఎక్కువ మంది జనం ఉండేటప్పుడు బండ బూతులు తిట్టడం. నేను మందిరంలో ఉన్నాను వాడు బయట ఉన్నాడు. ఇవన్నీ పెట్టి వీడు ఎట్లా రియాక్ట్ అవుతాడో చూసినాడు. సరే పో! ఇప్పుడు ఆయన పెద్ద స్వామి అయి, ఇప్పుడు పెద్ద గడ్డము, ఒకాయన స్వామి శిష్యుడుఆయన చవక ఎత్తుకొని వచ్చాడు కొట్టడానికి. ఆయనకి ఇక్కడ చవక పడుతుందా పట్టదా అని తెలియదు. ఓ అని చెప్పి వచ్చినాడు ఆయుధ దారియై. దానికి కూడా నేను ఏమీ అనలే, అనుకో అనుకో మంచిదేలే స్వామి దగ్గర ఓర్పు వహించి ఉంటే మంచిది. అవతల పోయిన మనం వెళ్లి పట్టుకోవచ్చు ఆయన్ని. గడ్డం పెట్టి ఒక ఊపు ఊపి కింద పడేస్తే సరిపోతుంది. మనం అట్లాంటి పనులకు పోలా!


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

వేణు గారు: తృప్తి శాంతులకు చేయవలసిన పనులు వీటిని ఆచరిస్తూ (పూర్తి గాకుండానే) సార్ చెప్పటం మొదలు పెట్టారు.

సార్: చదివిన దాంట్లో గుర్తుపెట్టుకుని మరలా వాటిని ఆచరించడానికి ప్రయత్నం చేయటం. ఎంత మనము ఆచరించడానికి ప్రయత్నం చేస్తే అంత మంచిది. గుర్తుపెట్టుకోవటమే గొప్ప! తరువాత ఆచరించలేదే అని కలుక్కుమంటుంది. నువ్వు ఎప్పుడైతే గుర్తుపెట్టి రాసేశావో ఈ బ్రెయిన్ లో ఉండి ఎప్పుడూ ఆచరించలేదని కలుక్కుమంటుంది.

శ్రీ సచ్చిదానంద సద్గురు భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి మహారాజ్ కీ జై

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

## మహాత్ముల వాక్యాలు

**జిల్లెళ్ళమూడి అమ్మ**తో ఒక పండితుడు ‘అమ్మా! మేము సంసారంలో పడి కొట్టుకుంటున్నాము. ఇందులో నుంచి బయటపడే మార్గం’ అన్నారు.


**అమ్మ** : “సంసారం అంటే”? అని ప్రశ్నించారు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

పండితుడు : 'అంటే అదే భార్య పిల్లలు - దారేషణ పుత్రేషణ ధనేషణ అంటారే' అదే

**అమ్మ**: "నేనట్లా అనుకోను, **సంకల్పమే సంసారం అంటాను**" అన్నారు.

**శ్రీ భరద్వాజ మాస్టర్ యొక్క వివరణ** : అమ్మ అన్న యీ వాక్యంలో రెండర్థాలు స్ఫురిస్తాయి. అన్ని సంకల్పాలకూ కారణమైన మనస్సు, మనస్సు యొక్క అస్థిరత్వం, దానివల్ల కలిగే రాగద్వేషాది ద్వంద్వాలు - ఇవే బాహ్యంగా సంసారం ఏర్పడటానిక్కారణం అని ఒక అర్థం. సంసారం నుండి విముక్తుడవటం అంటే యీ సంకల్పాలు లేకుండా అంతా తానైన ఏకస్థితిలో వుండటమే.


ఇంతకంటే లోతైన అర్థం మరొకటి ఉంది. సంసారం అంటే మామూలుగా చెప్పుకునే అర్థం జన్మలకు కారణమైనదేనని. అమ్మ అన్నారు "జన్మకు కారణం అకారణం" అని. అంటే భగవత్సంకల్పమే సర్వసృష్టికీ, కాలానికీ, అందులో భాగాలమైన మనకూ, మనలో కలిగే సంకల్పాలకు కారణం అని. అంటే భగవత్సంకల్పమే సంసారం అయింది. సంసారాన్నుండి విముక్తి కూడా అప్పుడు భగవత్సంకల్పం వల్లే కావాలని స్ఫురణ - అంతేకాదు. **సంసారమంటే జన్మము, భార్య, పిల్లలు అని కాదు.**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

**అది మనదనుకోవటమే. అంతా వాడిదే (భగవంతుడిదేనని) అనుకోవటం తరుణోపాయమని** కూడా అంటారు.



**సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ పాదుకలు**